ఎవరైనా కొండపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటే, నరకంలో కూడా అతడు నిరంతరం అలా దూకుతూనే ఉంటాడు;

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైనా కొండపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటే, నరకంలో కూడా అతడు నిరంతరం అలా దూకుతూనే ఉంటాడు; ఎవరైనా విషం తాగి ఆత్మహత్య చేసుకుంటే, నరకంలో కూడా ఆ విషం అతని చేతిలోనే ఉంటుంది మరియు అదే విషాన్ని అతడు నిరంతరం తాగుతూనే ఉంటాడు;
ఎవరైనా కత్తితో లేదా ఇనుప వస్తువుతో పొడుచుకుని ఆత్మహత్య చేసుకుంటే, నరకంలో కూడా
అది అతని చేతిలోనే ఉంటుంది మరియు అదే వస్తువుతో అతడు నిరంతరం తన పొట్టను గాయపరుస్తూనే ఉంటాడు."
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆత్మహత్య గురించి స్పష్టంగా హెచ్చరించారు: ఎవరేనా ఈ లోకంలో ఆత్మహత్య చేసుకుంటే, ప్రపంచంలో చేసిన విధంగానే పరలోకంలో కూడా చేస్తూ నరకంలో శిక్ష అనుభవిస్తారు. ఎవరైనాా ఈలోకంలో కొండపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటే, నరకంలో కూడా అతడు శాశ్వతంగా కొండలపై నుంచి లోయలలోనికి దూకుతూ నిరంతరం శిక్ష అనుభవిస్తాడు. ఎవరైనా విషం ఆత్మహత్య చేసుకుంటే: నరకంలో కూడా అతని చేతిలో విషం ఉంటుంది, మరియు నరకంలో కూడా అదే విషాన్ని మళ్లీ మళ్లీ తాగుతూ శాశ్వతంగా శిక్ష అనుభవిస్తాడు. ఎవరైనా ఇనుప వస్తువుతో పొట్టను గాయపరుచుకుని చనిపోతే: నరకంలో అతని చేతిలో అదే ఇనుప వస్తువు ఉంటుంది, నరకంలో కూడా అదే వస్తువుతో పొట్టను గాయపరుచుకుంటూ శాశ్వతంగా శిక్ష అనుభవిస్తాడు.

http://www.sunnah.global/hadeeth/te/show/66204